నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం పలు ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ నాగేశ్వర్‌రావు తెలిపారు. కమలానగర్ ఫీడర్ పరిధిలోని కృష్ణానగర్, శంకర్‌నగర్, కమలానగర్ ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు.. కృష్ణానగర్ ఫీడర్ పరిధిలోని దుర్గానగర్, తులసీనగర్, గంగానగర్, వెంకటేశ్వర్‌నగర్ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 12.30నుంచి 1.30 వరకు, తులసీ నగర్ ఫీడర్ పరిధిలోని గోల్నాక, చేనెంబర్ మెయిన్ రోడ్ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 వరకు.. ఇందిరానగర్ ఫీడర్ పరిధిలోని తిలక్‌నగర్ మెయిన్ రోడ్, కిషన్‌రావు హాస్పటల్, ఇందిరానగర్, తిలక్‌నగర్ బ్రిడ్జ్ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

అంబర్‌పేట: విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్‌ను గురువారం నిలిపివేస్తున్నట్లు ఏడీఈ నాగేశ్వర్‌రావు తెలిపారు. కమలానగర్ ఫీడర్ గోల్నాక పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు కమలానగర్, కృష్ణానగర్, శంకర్ నగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కృష్ణానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 గంటల నుంచి 1:30 గంటల వరకు తులసినగర్, గంగానగర్, వెంకటేశ్వర నగర్, మేకలమండి, కృష్ణానగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ ఉండదు. తులసినగర్‌లో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 4:30 గంటల వరకు తులసినగర్, గోల్నాక, 6నెం .ప్రధాన రహదారి, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు. ఇందిరానగర్ ఫీడర్ పరిధిలో సాయంత్రం 3:30 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

కలెక్టరేట్‌ల ముట్టడికి కదలి రావాలి

బీసీ విద్యార్థి సంఘం నేత చంద్రశేఖర్‌గౌడ్



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: రాష్ట్ర వ్యాప్తంగా 16లక్షల 75వేల మంది విద్యార్థుల ఫీజులు చెల్లించాలని బీసీ విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 3వ తేదీన కలెక్టరేట్‌ల ముట్టడికి విద్యార్థిలోకం కదలి రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపు ఇచ్చారన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు చెల్లించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఫీజులు చెల్లించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

వీల్ చైర్స్ అందజేత



రైల్వే ఆస్పత్రికి వీల్ చైర్స్ అందజేస్తున్న హెల్త్‌కేర్ వలంటీర్ మొహమ్మద్ మఖ్దూమ్

కాచిగూడ: ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంబర్‌పేటకు చెందిన హెల్త్ కేర్ వలంటీర్ మొహమ్మద్ మఖ్దూమ్ బుధవారం లాలాగూడలోని రైల్వే ఆస్పత్రికు వీల్‌చైర్స్‌ను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శివ నారా ప్రసాద్, ఎఐఆర్ఎఫ్ అధ్యక్షుడు ఎస్.శ్రీధర్, పి.యుగంధర్, కెఎన్ స్వామి, ఎన్ఆర్‌సి రాజు, కృష్ణకుమారి, అనిల్ కుమార్, పూర్ణరావు, గిరిజ పాల్గొన్నారు.

ప్రేమ, అనురాగాలతో జీవించాలి

లిబర్టీ: మాతృ ప్రేమతో పరిపాలన సాగించాలని, అప్పుడే రాష్ట్రం, ప్రజలు సుభిక్షంగా ఉంటారని మాతృదేవోభవ సంస్థ జాతీయ అధ్యక్షుడు కేటీ.శ్రీధర్ అన్నారు. లిబర్టీ ప్లాజాలోని సంస్థ కార్యాలయంలో బుధవారం సత్‌సంగ్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో పుష్పాంలి, నందికొండలరావు, బాలాజీ, వేణు పాల్గొన్నారు.

3న బీసీ మహాసభను విజయవంతం చేయండి



ఉస్మానియా యూనివర్సిటీ: ఈ నెల 3న ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీల మహాసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ, తెలంగాణ జాగృతి విద్యార్థి నేతలు కోరారు. బుధవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట మహాసభ కోసం రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

అప్పుడు విస్తరణ.. ఇప్పుడు ఆక్రమణ!

- అంబర్‌పేట ఫ్లైఓవర్ వద్ద సర్వీస్ రోడ్డు చిక్కులు
- పలు ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన విస్తరించిన రోడ్డు
- సర్వీస్ రోడ్డు ఇరుకుగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికార యంత్రాంగం



గోల్నాక మార్కెట్ చౌరస్తాలో కుంచించుకుపోయిన సర్వీస్ రోడ్డు

అంబర్‌పేట: అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణం దాదాపు పూర్తికావొస్తోంది. కానీ సర్వీస్ రోడ్డు చిక్కులు తెచ్చిపెడుతోంది. సర్వీస్ రోడ్డంతా కుంచించుకుపోయింది. ప్రణాళిక ప్రకారం రోడ్డు విస్తరణ చేపట్టినప్పటికీ ఫ్లైఓవర్ పూర్తియ్యేసరికి సర్వీస్ రోడ్డు చిన్నగా మారిపోయింది. ఇది ఇలాగే వదిలేస్తే భవిష్యత్‌లో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతాయని స్థానికులు చెబుతున్నారు.

ఏడేళ్ల క్రితం పనులు షురూ..

ఏడేళ్ల క్రితం ప్రారంభమైన ఫ్లైఓవర్ పనులు నత్తకు నడకలు నేర్పించేలా సాగుతోంది. ఫ్లైఓవర్ కోసం 282 స్థల ఆస్తులను సేకరించారు. 90శాతం రోడ్డు విస్తరణ పనులు పూర్తయాకే నిర్మాణాన్ని ప్రారంభించారు. తాజాగా రోడ్డుపై తొలగించిన నిర్మాణాలు తిరిగి వెలిశాయి. కూల్చివేతలు చేపట్టి హద్దులు నిర్ణయించి అధికారులు చేతులు దులుపుకున్నారు.

ఆక్రమణలు పట్టించుకోని అధికారులు..

ప్రభుత్వం నుంచి నష్టం పరిహారం అందుకున్న భవన యాజమానులు తిరిగి పక్క నిర్మాణాలు చేపట్టుకున్నారు. నిర్మాణ ప్రాంతంలోని గాంధీ విగ్రహం చౌరస్తా చర్చ్, సల్వా గార్డెన్ ప్రాంతాలతో పాటు మరిన్నీ ప్రాంతాల్లో విస్తరించిన రోడ్డు ఆక్రమణకు గురైంది. పట్టించుకోవాల్సిన అధికార యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహించిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆక్రమణలు ఉంటే తొలగిస్తాం

విస్తరించిన రోడ్డును ఆక్రమిస్తే తక్షణమే తొలగిస్తాం. సేకరించిన ఆస్తులను ఫ్లైఓవర్ కోసమే వినియోగిస్తాం. పక్క నిర్మాణాలు ఉన్నా ఉపేక్షించం.

– డీఎంసీ మారుతీదివాకర్

ఐక్యతకు నిదర్శనం పద్మశాలి కాలనీవాసులు

ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: నూతన సంవత్సర వేడుకలు భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలి కాలనీలో బుధవారం వినూత్నంగా జరుపుకున్నారు. స్థానికంగా ఉండే 500 కుటుంబాలు ఒకే చోట భోజనం చేసేలా సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. పద్మశాలికాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సహపంక్తి భోజనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై కాలనీవాసులకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. ఐక్యతకు నిదర్శనం పద్మశాలి కాలనీవాసులను అభినందించారు. పండుగలు, శుభకార్యాలను కలిసికట్టుగా జరుపుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఇలాంటి మంచి వాతావరణం ప్రతి చోట ఉండాలని అన్నారు. అనంతరం ఆయనను కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు.

15ఏళ్లుగా నిర్వహిస్తున్నాం..

పదిహేను సంవత్సరాలుగా నూతన సంవత్సరం రోజు కాలనీలో సహపంక్తి భోజనాలు నిర్వహిస్తున్నామని సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. అందరం ఐక్యంగా ఉండాలనే ఆకాంక్షతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. స్థానికంగా ఉండే 500ల కుటుంబాలతో పాటు స్థానికేతరులకు సైతం భోజనాలు ఏర్పాటు చేశారు. సహపంక్తి భోజనాలను మహిళలే వడ్డించడం విశేషం. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ముఠా జైసింహ, బింగి నవీన్, సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు సుందర్‌పటాలే, ఆర్.ఆంజనేయులు, సొసైటీ నాయకులు శ్రీనివాస్ పటాలే, గోవింద్ రాజ్, కమల్‌కుమార్ శర్మ, సుజాత, ఉమా తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్



సహపంక్తిలో భోజనాలు వడ్డిస్తున్న మహిళలు

వైభవంగా ధన్వంతరి జయంతి ఉత్సవం

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: బాగ్‌లింగంపల్లిలోని వివేకానంద కేంద్రంలో ఆరోగ్య భారతి తెలంగాణ ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ... ప్రతి మనిషి ఆహార నియమాలు పాటిస్తే ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని అన్నారు. మితమైన ఆహారం తీసుకుంటూ వ్యాయామం లేక యోగా చేయాలన్నారు. రంగాచార్యులు . అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య భారతి ప్రతినిధులు చంద్రమౌళి, రామలింగేశ్వర్‌రావు, భరత్‌భూషణ్, రామచందర్, నర్సింహారావు, కేశవరావు, దేశ్‌పాండే, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బాగ్‌లింగంపల్లిలోని వివేకానంద కేంద్రంలో ధన్వంతరి జయంతి ఉత్సవాలు

చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

కాచిగూడ: ప్రార్థించే పెదవుల కన్నా సాయపడే చేతులే మిన్న.. సేవను మించిన దైవం లేదు.. సేవలోనే దేవుడు దాగి ఉన్నాడన్నది అక్షర సత్యం .. ఇదే స్ఫూర్తిని కలిగిస్తూ సేవలకు ప్రతి రూపంగా నిలుస్తున్న కాసుల అనసూయ–వెంకటేశం చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని 8వ ఏఎంఎస్‌జే స్పెషల్ జడ్జి జె.మైత్రేయి అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాసుల అనసూయ వెంకటేశం చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు మందులను అందజేశారు. ప్రముఖ సంఘ సేవకురాలు కాసుల అనసూయమ్మ శ్రీవీరభద్రస్వామి సేవా సమితిని స్థాపించి పలు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. కాసుల అనసూయమ్మ అడుగు జాడల్లో వారి కుటుంబ సభ్యులు ముందుకొచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభిందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సభ్యులు భూరం శంకర్, మేనేజింగ్ ట్రస్టీ కాసుల మల్లికార్జున్, అడ్వకేట్ కాసుల వినోద్, డాక్టర్ ఎస్.సూర్యప్రకాష్, డాక్టర్ అఖిల్ కుమార్ జా, కొండూరు వినోద్‌కుమార్, ప్రమోద్, మహిపాల్, నరేందర్, చింతరంజన్, అంతరామ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న ఏఎంఎస్‌జే స్పెషల్ జడ్జి జె.మైత్రేయి

రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి విజయాలు సాధించాలి

చిక్కడపల్లి: నూతన సంవత్సరంలో రెట్టింపు ఉత్సాహంతో కష్టించి పనిచేసి విజయాలను సాధిస్తూ సుఖసంతోషలతో ప్రజలు ఉండాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు వీఎస్టీ రాజు వీఎస్టీ కంపెనీలో ఉద్యోగ వీరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను అభినందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీజేపీ కోసం నిరతరం కష్టపడుతూనే వీఎస్టీ కంపెనీలో ఉద్యోగం చేస్తూ వీఎస్టీ రాజుగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, శ్రీకాంత్, దామోదర్, మహమూద్, కృష్ణప్రసాద్, సత్తిరెడ్డి, ప్రకాష్ యాదవ్, నర్సింహ, సుక్కయాదగిరి తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ నేత వీఎస్టీ రాజు అభినందిస్తున్న కార్పొరేటర్ పావని

ఘనంగా మహర్ విజయ్ దివస్

లిబర్టీ: మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం మహర్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జీ ప్రకాశ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బి.శంకర్, వీరన్న, జి.కిషన్, జి.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కార్యాలయంలో బీసీ ఐఏఎస్‌ను నియమించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: సీఎం కార్యాలయంలో బీసీ ఐఏఎస్ అధికారిని నియమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట మాట్లాడుతూ కీలక పదవుల్లో బలహీన వర్గలకు చెందిన ఐఏఎస్, ఏపీఎస్ అధికారులకు నియమించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పాలకులు గత ప్రభుత్వంలాగే బీసీ అధికారులను చిన్నచూపు చూస్తోందన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

లిబర్టీ: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఆప్ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. లిబర్టీలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. ఆయన ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేసి నేతలు, కార్యకర్తలకు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అన్సారీ, విజయ్ మల్లంగి, నర్సింగ్‌య మునాగౌడ్, డాక్టర్ లాక్యానాయుడు, అప్పసలాం, జావీద్ షరీఫ్, సుధారాణి, వైశాలి, ఆజాంబేగ్, రామస్వామి, సురేశ్, ధర్మేందర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన పబ్‌పై కేసు

బంజారాహిల్స్: న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి భారీ శబ్దంతో డీజే ఏర్పాటుచేసిన జూబ్లీహిల్స్ రోడ్డునంబర్–10లోని బాబీలాన్ పబ్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం రాత్రి పబ్‌లో అధికంగా సౌండ్ ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు ఫిర్యా దు చేశారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకు ని సౌండ్ సిస్టం సీజ్ చేసి నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.

పబ్‌లు, క్లబ్‌లపై యాంటీ నార్కోటిక్ టీంల ప్రత్యేక దృష్టి

బంజారాహిల్స్: నూతన సంవత్సరం సందర్భంగా గంజాయి, డ్రగ్స్ వినియోగించకుండా ఉండేందుకు యాంటీ నార్కోటిక్ టీమ్‌లు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లోని పబ్‌లు, క్లబ్‌లపై మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజామువరకు ప్రత్యేక దృష్టి పెట్టారు. అనుమానితుల కదలికలను గమనిస్తూ మత్తు పదార్థాల వినియోగం జరగకుండా చర్యలు తీసుకున్నారు.

కళలపై దృష్టి సారించాలి

శ్రీనగర్‌కాలనీ : విద్యార్థులు చిన్నప్పటి నుంచే చదువుతో పాటుగా డ్యాన్స్ లాంటి కళలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని టీవీ సీరియల్స్ నిర్మాత, కోవిద సర్వోదయ ఫౌండేషన్ చైర్‌పర్సన్ అనూహ్యారెడ్డి అన్నారు. ఎర్రగడ్డ డివిజన్ హైమావతినగర్‌లో గూడూరు వన్‌రాజ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వింగ్స్ ఆఫ్ ఫైర్ డ్యాన్స్ స్టూడియోను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాస్టర్ డ్యాన్సర్ వన్‌రాజ్‌రెడ్డి చిన్నతనంలోనే డ్యాన్స్ క్లాస్ స్థాపించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి, వన్‌రాజ్‌రెడ్డి తల్లిదండ్రులు జీ శ్రీధర్‌రెడ్డి, కల్యాణ్‌రెడ్డితో పాటు డాక్టర్ జి.విజయలక్ష్మి, డి.మంజులారెడ్డి, సీహెచ్.శోభారెడ్డి, లిషా వంశీరెడ్డి, డి.ప్రత్యక్షనందరెడ్డి పాల్గొన్నారు.



డ్యాన్స్ స్టూడియోను ప్రారంభిస్తున్న అనూహ్యారెడ్డి

కమీషన్ల ప్రభుత్వంగా రేవంత్‌రెడ్డి సర్కారు

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



కాచిగూడ: కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ..ఢిల్లీకి మూటలు పంపుతూ కమీషన్ల ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి సర్కారు మారిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీ విద్యార్థుల సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, 16 లక్షల75వేల మంది విద్యార్థుల ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద రాష్ట్రస్థాయి సదస్సు, భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం తెచ్చిన అప్పులు రూ.80 వేల కోట్లయితే, లక్ష కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు..? ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో..? శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నీల వెంకటేశ్, తంగెళ్లమూడి నందగోపాల్, నిమ్మల వీరన్న, రాందేవ్ మోదీ, ఉదయ్ నేత, రాజు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్



రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న భోలక్‌పూర్ నాయకులు



ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్‌ను కలిసిన అనిష్‌కుమార్



ఎమ్మెల్సీ ప్రొ. కోదండరామ్‌ను సన్మానిస్తున్న నర్సయ్య, శ్రీనివాస్



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సర వేడుకలను మంగళవారం రాత్రి నుంచి అంబర్‌పేట/ముషీరాబాద్ జోన్ పరిధిలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. 2024 సంవత్సరానికి సెలవంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాలనీల సంఘాలు, బస్తీ నేతలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు బుధవారం ఒకరినొకరు కలుసుకుని న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొందరు నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ పెద్దలను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో కేలండర్లు, డైరీలను ఆవిష్కరింపజేశారు.

– అంబర్‌పేట/ముషీరాబాద్ జోన్ బృందం



న్యూ ఇయర్ సంబరాల్లో గ్రీన్ రిచ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు



రాంనగర్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్



వి.హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న తొలుపునూరి కృష్ణాగౌడ్



ముఠా జైసింహకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ నేతలు



హెచ్ఏఎల్ ముదిరాజ్ కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం అధ్యక్షుడు రవికుమార్ ముదిరాజ్



గ్రేటర్ ఇన్‌ఫ్రా కార్యాలయంలో వేడుకలు జరుపుకుంటున్న సీఎండీ సయ్యద్ ఇమామ్



అంజన్‌కుమార్‌యాదవ్ శుభాకాంక్షలు తెలుపుతున్న అభిషేక్‌కెనడీ, నర్సింగ్, నాగేందర్